నవతెలంగాణ
1
మహబూబ్‌నగర్
బుధవారం | జూన్ 05, 2024 | www.navatelangana.com

డీకేఅరుణ ఎంపీగా గెలిచి ఏం చేస్తారు..?

- డీకేఅరుణ మంత్రిగా ఉన్నప్పుడే ఏమి చేయలేదని పలువురు ఆరోపణ



నవతెలంగాణ- బాలానగర్

మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి హయాంలో డీకే అరుణ రాష్ట్ర సమాచార శాఖ మంత్రిగా నియమితులయ్యారు. ప్రజలకు హామీలు ఇచ్చారు.ఏఒక్క హామీ నెరవేర్చ లేదని ప్రజల ఊహాగానాలో తెలిపింది. ప్రస్తుతం మహబూబ "నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా గెలిచి ప్రజలకు ఏంచేస్తారని ప్రజలు విస్మరించుకుంటున్నారు. గతంలో ఆమె సమాచార శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ ఏ ఒక్క బాధ్యత కూడా నెరవేర్చని డీకే అరుణ ప్రస్తుతం పార్లమెంటు అభ్యర్థిగా గెలిచి ప్రజలకు ఏమర్గబెడతారని స్థానికులు అంటు న్నారు. ఆమె స్థానికంగా ఉంటూ ప్రజలకు సేవలు అందించని డీకే ఇప్పుడు పార్లమెంట్లో ఉండి ఏం చేస్తారని ప్రజలు చర్చించుకుంటున్నారు.టిఆర్ఎస్ ఓట్లతోనే ఆమె నేడు గెలుపొందిందని ప్రజల ఊహాగానాలు

పంచముఖ ఆంజనేయస్వామి వార్షికోత్సవ హోమం



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని రాఘవపూర్ గ్రామంలో పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం దేవాలయ వార్షికోత్సవం కార్యక్రమనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డిని ఘనంగా సత్కరించారు. ఆతరువాత ఆయన గ్రామంలో ఉన్న గ్రామ దేవతలకు పోతు రాజు, ఎల్లమ్మ, బొడ్రాయి దేవతలకు అంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, హోమం చేశారు. అనంతరం ఆలయ అర్చకులు అభిమన్యురెడ్డికి వేద ఆశీర్వాదం అందించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి దొండ్లపల్లి పరిధిలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచ్లు, మాజీ ఉప ఉప సర్పంచ్లు, మాజీ వార్డు మెంబెర్స్, యువసేన నాయకులు, నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

వాగ్దేవి అద్భుత విజయం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

నీట్ యూజీ 2024 మంగళవారం విడుదల చేసిన పరీక్ష ఫలితాలలో జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ డంకా మోగించారని వాగ్దేవి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థులందరినీ ప్రత్యేకంగా అభినందించారు వన్ క్లాస్ ప్రత్యేక ప్రోగ్రాం తో ఇన్నోవేటివ్ సైంటిఫిక్ టీచింగ్ అప్రోచ్ తో నాణ్యమైన విద్యను అందించి జాతీయస్థాయిలో మేము సైతం అంటూ విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి సాధారణ విద్యార్థులు సైతం డాక్టర్లుగా మార్చిన ఘనత వాగ్దేవి అని ఇంతటి ఘనవిజయానికి అధ్యాపకుల సమిష్టి కృషి అని మట్టిలో మాణిక్యాలై ఆర్థికంగా వెనుకబడిన కొందరు నిరుపేద విద్యార్థులకు ఉచిత కోచింగ్ ఇస్తూ వారి జీవిత కల అయినా డాక్టర్ కావడాన్ని నిజం చేసిన ఘనత వాగ్దేవి జూనియర్ కళాశాలకు దక్కిందని తెలిపారు 45 మంది విద్యార్థులలో 30 పైగా మెడికల్ సీట్లు సాధింపజేసి తల్లిదండ్రుల యొక్క ఆదరాభిమానాలు చురగొన్న విద్యాసంస్థ వాగ్దేవి జూనియర్ కళాశాల కావడం చాలా సంతోషంగా ఉందని తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో ఐఐటి నీట్ అకాడమీ ఇన్చార్జ్ పావని రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ గీతాదేవి వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి నందన్ రెడ్డి అకాడమీ అడ్వైజర్ యాకూబ్ ఎంసెట్ ఇంచార్జ్ షాకీర్ ఎగ్జామినేషన్ ఇంచార్జ్ చెన్నయ్య మరియు యాజమాన్య సభ్యులు కోట్ల శివకుమార్ రాఘవేంద్రరావు సతీష్ రెడ్డి నాగేందర్ మరియు అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలి

- ఈనెల 13న కలెక్టరేట్ ముట్టడి ధర్నా
- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి



నవతెలంగాణ-మహమ్మదాబాద్

మండలంలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న ఆశా వర్కర్లు పనికి తగ్గ వేతనం అందించడం లేదని, అధిక పని భారం,సంబంధంలేని పనులు చెప్పడం అధికారులు వేధింపులకు పాల్పడుతున్నారని కనీస వేతనం 26,000 చేయాలన్నారు. బోనస్,పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని నిరసిస్తూ ఈనెల 13న కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మంగళవారం మండల కేంద్రంలో తెలిపారు. ఈనెల13న జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నాకు వెళ్లడానికై ఆశ వర్కర్లు రేణుక,పద్మ,పుష్ప, మంజుల,మౌనిక, విజయలక్ష్మి,వెంకటమ్మలతో కలిసి పీఎస్సీ సూపర్వైజర్ రవికి వినతి పత్రం అందించారు.

బీఆర్ఎస్ పార్టీకి అత్యధిక మెజారిటీ ఇచ్చిన ఉమ్మడి దొండ్లపల్లి గ్రామపంచాయతీ

నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని ఉమ్మడి దొండపల్లి గ్రామ పంచాయతీలో పార్లమెంట్ ఎన్నికలలో పోలైన మొత్తం ఓట్లు2,176 కాగా అందులో బీఆర్ఎస్ పార్టీ మాత్రం భారీగా అత్యధిక ఓట్ల మెజారిటీతో 48.39 శాతంతో 1,053 ఓట్ల మెజార్టీతో కైవాసం చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ 565 ఓట్లను కైవాసం చేసుకుంది. అదేవిధంగా బిజేపీకి 558ఓట్లు వచ్చాయని పలువురు తెలిపారు.

నీట్ ఫలితాలలో విజయదుందుభి మోగించిన రిషి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఎన్‌టిఎ నీట్ ఫలితాలలో జిల్లా కేంద్రంలోని రిషి ఐఐటి నీట్ అకాడమీ విద్యార్థులు జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించి విజయదుందుభి మోగించినట్లు అకాడమీ డైరెక్టర్ చంద్రకళ వెంకట్ తెలిపారు. మంగళవారం విడుదలైన ఫలితాలలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 720 మార్కులకు గాను 627 మార్కులు సాధించి కె .అనన్య మొదటి స్థానంలో నిలిచినట్లు వారు తెలిపారు. ఈ మౌనిక 621 మార్కులు, ఎండి సఫాన్ సాదు 610 మార్కులు, సంతోష ఏ సంతోష్ కుమార్ 600 మార్కులు మార్కులు సాధించి రికార్డు సృష్టించారని తెలిపారు. 600 మార్కులకు పైగా 4 విద్యార్థులు, 550 మార్కుల పైగా 54 మంది విద్యార్థులు, 450 మార్కులకు పైగా 126 మంది విద్యార్థులు, వివిధ స్థాయిలో 165 మంది విద్యార్థులు మెడికల్ సీట్లు సాధించినట్లు వారు తెలిపారు. ఇన్ని సీట్లు మా అకాడమీ విద్యార్థులు సాధించినందుకు ఎంతో గర్వంగా ఉందన్నారు.ఇదే స్ఫూర్తితో వెనుకబడ్డ పాలమూరు జిల్లా నుండి భవిష్యత్తులో మరిన్ని ర్యాంకులు సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



పాలమూరులో సెరి సగం

- నాగర్ కర్నూల్ లో కాంగ్రెస్ మహబూబ్‌నగర్లో బీజేపీ కైవసం
- పాలమూరులో మిశ్రమ ఫలితం
- మూడో స్థానానికి బీఆర్ఎస్ పరిమితం
- బీఆర్ఎస్ ఓటమికి స్వయంకృతాపరాధమే కారణం
- ఎనిమిది సార్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రచారానికి వచ్చిన ఫలితం శూన్యం
- గెలుపుని ముందే ఊయించాను
- నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల పోరులో నాగర్‌కర్నూల్ పార్ల మెంట్ నుండి కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి మహబూబ్ నగర్ నుండి బిజెపి అభ్యర్థిగా డీకే అరుణ విజయం సాధించారు. అట్టహాసంగా పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించిన బీఆర్ఎస్ మూడో స్థానానికి పరిమితం కావడం విశేషం. నాగర్ కర్నూల్ నుండి సుదర్ఘ రాజకీయ అనుభవం కలిగిన మల్లు రవి మొదటి నుంచి ప్రచారంలో దూకుడు ప్రదర్శిస్తూ వచ్చాడు. ఇక్కడి నుండి మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్ నుంచి పోటీ చేశారు. మంచి పరిపాలన దక్షుడిగా పేరున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుస్తాడు అనే ప్రచారం జోరుగా సాగింది. ఎన్నికలు మరో పక్షం రోజులు ఉండగానే బీఆర్ఎస్ శ్రేణులు అస్త్ర సన్యాసం చేశారు. గంపగుత్తగా బీజేపీ వైపు ఓట్లు వేశారనే విమర్శలొచ్చాయి. దీంతో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మూడో స్థానానికి పరిమితమయ్యారు. ఇక బిజెపి నుండి పోటీ చేసిన పోతుగంటి భరత్ ప్రసాద్ పార్టీకి ఓటు బ్యాంకు లేకున్నప్పటికీ రెండో స్థానానికి చేరి ఉనికిని చాటుకున్నారు. మల్లు రవి మొదటినుండి ప్రచార హోరు సృష్టిస్తూ ప్రజలను తమ వైపు తిప్పుకొని రాజకీయ వాతావరణన్ని అనుకూలంగా మార్చుకున్నాడు. మహబూబ్నగర్లో మాత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎనిమిది సార్లు వచ్చి బహిరంగ సభలు ఏర్పాటు చేసిన విజయం సాధించలేకపోయారు.



నాగర్ కర్నూల్ నుండి ఎంపీగా బరిలోకి దిగిన మల్లు రవి కి 465072 ఓట్లు పోలై 94414 ఓట్ల మెజార్టీని సాధించారు. 38.14 శాతం ఓట్లను సాధించారు. బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ కు 370658 ఓట్లు బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు 321343 ఓట్లు పోలయ్యాయి. దీంతో నాగర్‌కర్నూల్‌లో సుమారు 94 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో ఎంపీగా మల్లు రవి విజయం సాధించారు.అదేవిధంగా మహబూబ్‌నగర్ నుంచి డీకే అరుణకు 5,06,747 ఓట్లు రాగా సమీప కాంగ్రెస్ అభ్యర్థి 5,03,111 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ మన్నె శ్రీనివాస్ రెడ్డికి 154296

మహబూబ్ నగర్ ఎంపీ విజేత

మొత్తం ఓటర్లు	పోలైనాఓట్లు	పార్టీవిజేత	మేజార్టీ
16,82,470	12,82,470	బీజేపీ డీకే అరుణ	4,500

నాగర్‌కర్నూల్ ఎంపీ విజేత

17,38,254	12,67,471	కాంగ్రెస్ మల్లురవి	94,414

మంది ఓట్లు వేశారు.నాగర్ కర్నూల్‌లో 17,38,254 మంది ఓటర్లు ఉండగా 12,67,471 ఓట్లు పోలయ్యాయి.69.46 ఓట్లు పోలయ్యాయి. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో 16,82,470 మంది ఓటర్లు ఉండగా 12,82,470 ఓటు పోలయ్యాయి. ఇక్కడ72.43 శాతం మంది ఓటు హక్కును వినియోగించు కున్నారు. 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో నాగర్‌కర్నూల్ లో టిఆర్ఎస్ నుండి పోటీచేసిన పోతుగంటి రాములు కు 4,99,672 ఓట్లు వచ్చాయి. 1,89,748 ఓట్ల మెజార్టీ వచ్చింది. సమీప కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవికి 3,09,924 ఓట్లు వచ్చాయి. బీజేపీ నుండి పోటీ చేసిన బంగారు శృతికి 1,29,021 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. మహబూబ్‌నగర్ నుంచి టీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన మన్నె శ్రీనివాస్ రెడ్డి411402 ఓట్లు పోలయ్యాయి. సమీప బీజేపీ అభ్యర్థి డీకే అరుణకు 333473 ఓట్లు రాగా కాంగ్రెస్ అభ్యర్థి చెల్లా వంశీచంద్‌రెడ్డికి 1,93,631 ఓట్లు వచ్చాయి. 2019లో కాంగ్రెస్ నుండి పోటీ చేశారు.కానీ గెలువలేదు. కానీ 2024 మల్లు రవి ఈసారి జరిగిన ఎన్నికల్లో భారీ ఆధిక్యతతో విజయం సాధించారు. బీఆర్ఎస్ నుంచి గతంలో పోటీ చేసి గెలిచిన పోతుగంటి రాములు కుమారుడు భరత ప్రసాద్ ఓటమిపాలయ్యారు. ఇక బీఆర్ఎస్ నుండి బరిలో నిలిచిన మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఘోర ఓటమి చవిచూడాల్సి వచ్చింది. మహబూబ్‌నగర్ నుంచి 2019లో బీజేపీ పోటీ చేసి ఓడిపోయిన డీకే అరుణ ఈసారి 3636 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. గతంలో బీఆర్ఎస్ నుంచి గెలిచిన మన్నె శ్రీనివాస్ రెడ్డి ఘోర పరాజయం పాలయ్యారు. కాంగ్రెస్ నుండి పోటీ చేసిన చల్లా వంశీచంద్ రెడ్డి స్వల్ప ఓట్లతో ఓటమిపాలు కావడం గమనర్హం.

బీఆర్ఎస్ స్వయంకృతాపరాధమే ఓటమికి కారణం

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో బీఆర్ఎస్ ఓటమికి స్వయంకృతాఅపరాదమనే చెప్పవచ్చు. గ్రామీణ ప్రాంతాలలో చెక్కుచెదరని ఓటు బ్యాంకు ఉంది. ఇప్పటికీ సంక్షేమ పథకాల విషయంలో ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉంటారు. అయితే ఆది నాయకత్వం బీఆర్ఎస్ గెలుపు కోసం కాకుండా బీజేపీ గెలుపుకు దోహదం చేశారు. దీంతో మూడో స్థానంలో ఉన్న బీజేపీ రెండో స్థానానికి చేరిపోయింది. మూడో స్థానంలో ఉండాల్సిన బీజేపీ రెండో స్థానానికి వచ్చింది.



గత నెలలో నిర్వహించిన పార్లమెంటు ఎన్నికలు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉత్కంఠ భరితంగా కొనసాగాయి.నాగర్‌కర్నూలు పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలుమహబూబ్‌నగర్ పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో కొనసాగిన ఎన్నికల పోలింగ్ ఫలితాలను మంగళవారం ఆయా జిల్లా కేంద్రాలలో లెక్కింపును చేపట్టారు. నాగర్ కర్నూల్ పార్లమెంటులో మొత్తం ఓటర్లు 17లక్షల 38 వేల 254 మంది ఉన్నారు. అందులో 12 లక్షల 67వేల 471 ఓట్లు పోలైయ్యాయి.కాంగ్రెస్ నుంచి మల్లు రవికి 4లక్షల 65వేల 072 ఓట్లు వచ్చాయి.బీజేపీకి అభ్యర్థి భరత్ ప్రసాద్‌కు 3లక్షల 70 వేల 658 ఓట్లు వచ్చాయి.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ ఎంపీ డాక్టర్ మల్లు రవి సమీప బీజేపీ అభ్యర్థి పోతుగంటి భరత్ పై 94,414 ఓట్లతో విజయం సాధించారు. మూడో స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు 3,21,343 ఓట్లు వచ్చాయి. అదేవిధంగా మహబూబ్‌రగర్ పార్లమెంటులో మొత్తం ఓటర్లు 16లక్షల 82 వేల 470 మంది ఉన్నారు. అందులో 12 లక్షల 82వేల 470 ఓట్లు పోలైయ్యాయి. బీజేపీ అభ్యర్థి డీకే అరుణకు 5,06,747 ఓట్లు వచ్చాయి.కాంగ్రెస్ నుంచి వంశీచంద్‌రెడ్డికి 5,03,111 ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ నుంచి మన్నెశ్రీనివాస్‌రెడ్డికి 1,54,792 ఓట్లు వచ్చాయి. .కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిపై బీజేపీ అభ్యర్థి డీకే అరుణ 4,500 మెజార్టీతో విజయం సాధించారు.కాంగ్రెస్ పార్టీకి ఒక స్థానాన్ని,బీజేపీకి పాలమూరు స్థానాన్ని ఓటర్లు కట్టబెట్టారు.



ఓటింగ్ సరళి పరిశీలిస్తే మునుముందు బీఆర్ఎస్ గడ్డు పరిస్థితులు ఎదుర్కొన అవకాశాలున్నాయని పలువురు తెలిపారు.



అయోధ్యలో ఫెయిల్... పాలమూరులో పాస్

- పోరాడి ఓడిన కాంగ్రెస్
- గ్రామాలకు తాకిన హిందుత్వం అజెండా
- ప్రజా ఉద్యమాలను విస్మరిస్తే లౌకిక వ్యవస్థకు ప్రమాదం



నవతెలంగాణ-మహబూబ్ నగర్

2024 18వ పార్లమెంట్ ఎన్నికల సంఘం గ్రామంలో ప్రజా ఉద్యమాల ప్రాధాన్యతను గుర్తు చేశాయి. ప్రజా సంక్షేమం మరిచి హిందుత్వ ఎజెండాతో దేశాన్ని పాలిస్తున్న బిజెపి ప్రభుత్వానికి ఓటర్లు గట్టి బుద్ధి చెప్పారు. 400 సీట్లకు పైగా బిజెపి గెలిచి హిందూ రాష్ట్రంగా ప్రకటిస్తాం అని చెప్పుకున్న పార్టీకి ఈ ఫలితాలు ఒక గుణపాఠం నేర్పించాయి. అయోధ్య రాముడు పేరుతో దేశాన్ని పరిపాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం రాముడి దేవాలయం దగ్గర ఓటమి పాలు అయింది. అయోధ్య దేవాలయం ఉన్న ఉత్తరప్రదేశ్ లోని పైసాబాద్ నియోజకవర్గంలో ఎస్పీ చేతులు బిజెపి ఘోర పరిజయం చెందింది. కానీ వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న పాలమూరు గడ్డపై బిజెపి జెండా ఎగరడం లౌకిక ప్రజాస్వామ్య వాదు లను కలవర పెడుతున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ చివరి వరకు పోరాడి స్వల్ప ఓట్లతో ఓడిపోయింది. ఈ పార్ల మెంటు పరిధిలో మొత్తం 16,82, 470 ఓట్లు ఉండగా 12,85,858 ఓటర్లు ఓటు హక్కు వినియోగించు కున్నారు. మంగళవారం ఉదయం ఎనిమిది గంటలకు పాలమూరు విశ్వ విద్యాలయంలో కౌంటింగ్ ప్రారంభించగా మొత్తం 20 రౌండ్లో ఓట్లు లెక్కించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు మొదలుకొని చివరి రౌండు వరకు కాంగ్రెస్ బిజెపి మధ్య ఓరాహోరీగా ఓట్ల కౌంటింగ్ జరిగింది.... చివరకు స్వల్ప ఓట్ల తేడాతో బిజెపి అభ్యర్థి డీకే అరుణమ్మ విజయం సాధించింది. ఇక్కడ ప్రజా స్వామ్య లౌకిక వాదులు ప్రజలు తెలుసు కోవలసిన విషయం ఒకటి ఉన్నది. అయోధ్యలో రాముని గుడికి శంకుస్థాపన చేసినప్పుడు 80 స్థానాలకు గాను 76 సీట్లు గెలుచుకున్న బిజెపి గుడి ప్రారంభమై ఆరు నెలల లోపే అయోధ్య ఉన్న నియోజకవర్గంలో పాటు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో 40 లోపు స్థానాలకు పరిమితం అయిన విషయం ప్రజలందరూ తెలుసు కోవడం మన భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుంది. దేశం అభివృద్ధి చెందాలన్న ప్రజలు ఆర్థికంగా ఎదగాలన్న ప్రభుత్వ విధానాలు లేదా దళిత బడుగు బలహీన వర్గాల వారికి చేయూత ఇచ్చే విధంగా ఉండాలి. కానీ పది సంవత్సరాల బిజెపి పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం ప్రైవేటీకరించడం ప్రజలపై భారం మోపడమే సాగింది. ఈ విషయం గ్రహించిన అయోధ్య ప్రజలు మానవ జీవనానికి భక్తి ఒక మనశాంతికి సంబంధించిందని మంచి జీవనం కోసం అభివృద్ధి మార్గమని నమ్మినారు. ఎంతో దూరంలో ఉన్న పాలమూరు ప్రజలు హిందుత్వంలోకి పోవడానికి రాజకీయ పార్టీలు ప్రజలకు చైతన్యవంతం చేయడంలో విఫలం అవుతున్నారు అనే విషయం స్పష్టంగా తెలిసిపోతుంది. ఈ నియోజకవర్గ పరిధిలో వామపక్ష ప్రజాసంఘాల బలం ఓటమి గెలుపు నిర్ణయించే శక్తి ఉంటుంది. కానీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీరందరినీ కలుపుకుపోవడంలో సరైన పాత్ర పోషించలేదని విషయం తెలిసిపోయింది. గ్రామీణ ప్రాంతానికి తాకిన హిందుత్వ ఎజెండా ప్రమాదాన్ని ఇప్పటికైనా ప్రజా ఉద్యమాల ద్వారా మాత్రమే వెనక్కి మెట్టగలమనేది చరిత్ర మనకు నేర్పింది. నిరంకుశ నిజాం సర్కారులపై భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం సాయిధరైతంగా పోరాటం జరిగిన ప్రాంతం ఇది. ఈ విషయాన్ని ప్రస్తుత పాలకులు గ్రహించాలని ప్రజా సమస్యలు ప్రజా ఉద్యమాలను గౌరవించి గుర్తించి ప్రోత్సహించగలిగితే భవిష్యత్తులో హిందుత్వ వాదులను ఎంకికి నెట్టగలమని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.





5 నుంచి ఇంటర్ సప్లమెంటరీ మూల్యాంకనం

- డీఐఈఓ
- మొదటి స్పెల్ లో 7 సబ్జెక్టులు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఈనెల 5నుండి ఇంటర్మీడియేట్ సప్లమెంటరీ స్పాట్ వ్యాల్యువేషన్ క్యాంపునకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు క్యాంప్ అధికారి మరియు జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా. శ్రీధర్ సుమన్ తెలిపారు. మంగళవారం ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కు చెందిన ఐదు జిల్లాల ప్రిన్సిపాళ్లు, జూనియర్ లెక్చరర్లు ఈ మూల్యాంకనంలో పాల్గొననున్నారు. మొదటి స్పెల్ 5 వ తేదీ నుండి ప్రారంభం కానుందని ఇందులో సంస్కృతం, తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్, సివిక్స్, ఫిజిక్స్, ఎకనామిక్స్ ఏడు సబ్జెక్టుల అధ్యాపకులు పాల్గొననున్నారు. జిల్లాల వారీగా మూల్యాంకన సిబ్బంది వివరాలను తెలియజేస్తూ, జోగులాంబ గద్వాల - 92, వనపర్తి - 181, నాగర్ కర్నూల్ - 171, మహబూబ్ నగర్-221 నారాయణ పేట్ 110 మొత్తం 775 మంది మొదటి స్పెల్ మూల్యాంకనంలో పాల్గొననున్నారు. మూల్యాంకన సిబ్బంది నియామకం తో పాటు క్యాంపు ఏర్పాట్లలో భాగంగా నీరు, ఫ్యాన్లు, డ్యుయల్ డెస్కులు, వాష్ రూంలు, క్యాంటీన్ తదితర ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మూల్యాంకన సిబ్బంది క్యాంపు వేళలను ఖచ్చితంగా పాటించాలని ఉదయం 10 గం. ల నుండి సాయంత్రం 5 గం. ల వరకు ఉదయం 15 పేపర్లు, మధ్యాహ్నం 15 పేపర్లు మదింపు చేయడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సిబ్బంది తమ-తమ సెల్ ఫోన్లను చీఫ్ ఎగ్జామినర్ల వద్ద ఉంచాలని, మూల్యాంకన సమయంలో సెల్ ఫోన్లలో మాట్లాడరాదని సూచించారు. అనధికార వ్యక్తులు క్యాంపులో తిరగరాదని, సిబ్బంది అందరూ తప్పనిసరిగా ఐడెంటిటీ కార్డులు ధరించాలని సూచించారు. మూల్యాంకనంలో మార్కుల నమోదు, టోటలింగ్, బబ్లింగ్ తదితర అంశాల్లో చీఫ్ ఎగ్జామినర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా జిల్లాల్లో మూల్యాంకన సిబ్బందిని తప్పక రిలీవ్ చేసేలా జిల్లా అధికారులు కళాశాలలకు తగు ఆదేశాలు జారీ చేయాలని, బోర్డు ద్వారా నియామకం అయి, రిలీవ్ చేయని కాళాశాలలకు నోటీస్ లు జారీ చేసి పెనాల్టీలు విధించడం జరుగుతుందని, ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాళ్లు అధ్యాపకులను సకాలంలో మూల్యాంకన కేంద్రానికి పంపించాలని సూచించారు.



ఉపాధి కూలీల ధర్నాను విజయవంతం చేయండి



నవతెలంగాణ - పెబ్బేరు

ఉపాధి కూలీల సమస్యలపై జూన్ ఆరవ తేదీన వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరుగు ధర్నాను జయప్రదం చేయా లని వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు నిచ్చింది. మంగళవారం తెలంగాణ వ్యవ సాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి, గుమ్మడం గ్రామా లలో ఉపాధి పని ప్రదేశాలకు వెళ్లి కూలీలకు సమ్మర్ అలవెన్స్ తిరిగి ప్రారంభించాలని, పనిముట్లకు డబ్బులు ఇవ్వాలని నాలుగు వారాల నుంచి పెండింగ్లో ఉన్న కూలీ డబ్బులు తక్షణమే చెల్లించాలని కూలి రేట్లు, పని దినాలు పెంచాలని జరుగుతున్న ధర్నాకు కూలీలు అధిక సంఖ్యలో తరలిరావాలని కరపత్రాలు పంపిణీ చేస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పెబ్బేరు మండల కార్యదర్శి ఆర్ దేవన్న తదితరులు పాల్గొన్నారు.

మల్లురవి గెలుపు పట్ల కాంగ్రెస్ సంబురాలు



నవతెలంగాణ - వీపనగండ్ల

మండల కేంద్రంతో పాటు గోవర్ధనగిరి పలు గ్రామాలలో నాగర్ కర్నూల్ ఇండియా కూటమి పార్ల మెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలు పొందడంపై కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలు బాణసంచాలు కాలుస్తూ సంబు రాలు జరుపుకొని స్వీట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కృషి చేసిన పార్టీ కార్యకర్తలకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ కన్వీనర్ ఉండి, మహబూబ్ బాషా, కాంగ్రెస్మండల నాయకులు , మాజీ ఎంపీటీసీ పెంటయ్య, కు మ్మరి వెంకటస్వామి, బి, వెంకటస్వామి, సుధాకర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, చుక్క కరుణాకర్ రామకృష్ణ , విష్ణు చారి, కమ్మరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

- జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు



నవతెలంగాణ - ఆత్మకూర్

సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు డిమాండ్ చేశారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ. ఉపాధి కూలీలకు వేసవి అలవెనుసులు ఇవ్వాలని రోజు కూలి రూ. 600 లు ఇవ్వాలని పని ముట్లకు రోజుకు రూ. 20లు ఇవ్వాలని ,కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి రూ.600 ఇవ్వాలని, మేట్ల వ్యవస్థను పునరుద్ధరించాలని, జూన్ 6న జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహించడం జరుగుతుందని. ఈ ధర్నాకు ఉపాధి కూలీలు మెట్లు వాచర్లు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ సంబురాలు



నవతెలంగాణ - వీపనగండ్ల

మండల పరిధిలోని పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మళ్లీ ప్రభుత్వ ఏర్పాటు చేసే సందర్భంగా టిడిపి కార్యకర్తలు బాణ సంచాలు కాలుస్తూ సంబరాలు జరుపుకొని స్వీట్లు పంపిణ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాబు నాయుడు, నాయకులు ముంత బజార్ ముంత బిచ్చన్న ముంత రజిని బాబు, ఏ ,లక్ష్మయ్య, ఎస్ అంజి జి మహేష్, లక్ష్మీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల ఉత్సవాలు

- అమ్మవారికి నైవేద్యం సమర్పణ



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామంలో మంగళవారం నాడు బోనాల పండుగను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించుకున్నారు.మరి కొందరు భక్తులు టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.యువకులు,పెద్ద మనుషులు డప్పులు కొడుతూ నృత్యాలు చేస్తూ పండగ వాతావరణంను నెలకొల్పారు.మహిళలు బొడ్డెమ్మలతో అలరించారు.గ్రామ పెద్దలు ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

అందుబాటులో జీలుగ విత్తనాలు



నవతెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని రైల్వే స్టేషన్ నందుగల .ఎంజీ. గార్డెన్ ఫంక్షన్ హాల్ పక్కనగల ఆగ్రో రైతుసేవ కేంద్రం నందు జీలుగా విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పచ్చి రొట్ట పంటలను వేయదలచిన రైతులు పొలం పాస్ బుక్కు, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ జిరాక్స్, తీసుకొని వ్యవసాయ శాఖ కార్యాలయంను సంప్రదించాలని పేర్కొన్నారు. 30 కేజీల జీలుగ విత్తనాల బస్తా రూ.1116లు ప్రభుత్వ సబ్సిడీతో లభ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.

వివాహ వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన మిత్ర బృందం



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామానికి చెందిన రాజేందర్ గౌడ్ దంపతులు, ప్రవీణ్ దంపతుల వివాహ వేడుకలను వారి మిత్రులు మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దంపతులతో కేక్ కట్ చేయించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

మల్లురవి గెలుపు పట్ల హర్షం

నవతెలంగాణ - వీపనగండ్ల

నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలుపు పట్ల ఎంపీటీసీల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇంద్ర కంటి వెంకటేష్ మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు వల్లభాపురం నారాయణరెడ్డి, ఎత్తం కృష్ణయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోదాల బీరయ్య యాదవ్, మండల సీనియర్ నాయకులు మండల సీనియర్ నాయకులు బొల్లారం సుదర్శన్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, వా వి లాల మదన్ మోహన్ రావు, వెంకటరాజయ్య, కుమ్మరి వెంకటస్వామి, ఎస్ రవీందర్ రెడ్డి, బి వెంకటస్వామి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. డాక్టర్ మల్లు రవి గెలుపుకు కృషి చేసిన పార్టీ కార్యకర్తలకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..

దేశ్‌కి నేతకు దిక్కు లేకుండా పోయింది

- బీ.ఆర్.ఎస్ పార్టీకి నూకలు చెల్లాయి
- ఎంపీ ఎన్నికలలో ఒక్క సీటు సాధించలేని బీ.ఆర్.ఎస్‌ని 100 అడుగుల లోతులో బొందపెట్టాం
- బీజేపీకి అయోధ్యలోనే ఘోర పరాజయం
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



నవతెలంగాణ - వనపర్తి

నేనే దేశ్ కి నేత అవుతానని కేంద్రంలో చక్రం తిప్పి కాంగ్రెస్ పార్టీని ఓడిస్తానని ప్రగల్బాలు పలికిన తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు నేడు రాష్ట్రంలో దిక్కులేకుండా పోయిందని... మంగళవారం నిర్వహించిన నాగర్ కర్నూల్ ఎంపీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో బీఆర్ఎస్ పార్టీకి ఒక్కటంటే ఒక్క సీటు కూడా దక్కలేదని తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ పార్టీని 100 అడుగుల లోతులో తీసి బొంద పెట్టారని ఇకపై తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ కంటికి కూడా కనిపించదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. ఎంపీ ఎన్నికల ఓట్ల లెక్కింపు అనంతరం డాక్టర్ మల్లు రవి గారి విజయాన్ని పురస్కరించుకొని వనపర్తి రాజీవ్ గాంధీ చౌరస్తాలో మంగళవారం సాయంకాలం ఏర్పాటుచేసిన కృతజ్ఞత సభలో వనపర్తి ఎమ్మెల్యే తూడీ మేఘా రెడ్డి పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఇచ్చిన శ్రీమతి సోనియా గాంధీ పట్ల నిర్లక్ష్యపు



మాటలు మాట్లాడిన వనపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం నైతికంగా కాంగ్రెస్ పార్టీని విజయం సాధించిందని పేర్కొన్నారు. కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎమ్మెల్యేలైన నాకు వ్యతిరేకంగా పనిచేసిన ఇంటి దొంగల మాయ మాటలు నమ్మకుండా కాంగ్రెస్ పార్టీకి అమూల్యమైన ఓట్లు వేసి డాక్టర్ మల్లు రవిని ఎంపీగా గెలిపించిన వనపర్తి నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. వనపర్తి ఎమ్మెల్యే కు మంచి పేరు రాకూడదని లేనిపోని ఆరోపణలు చేసినంతమాత్రాన వనపర్తి ప్రజలు నమ్మబోరని ఎమ్మెల్యే మేఘ రెడ్డిని దీవించేందుకు ఆశీర్వదించేందుకు మేము ఎల్లవేళలా తోడు ఉంటామని నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లు రవిని గెలిపించి నిరూపించారని అన్నారు. వనపర్తి నియోజకవర్గం ఎవరి తాత సొత్తు కాదని, తన తాతలు, తండ్రులు ఎవరు కూడా ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు కాలేదని కేవలం వనపర్తి ప్రజలు ఆశీర్వదించి ఈ ఎమ్మెల్యే పదవిని ఇచ్చారని ఆయన అన్నారు. నేను నా తర్వాత నా ఇంటి వాళ్ళు అంటూ వారసత్వపు రాజకీయాలు చేసేందుకు వనపర్తి నియోజకవర్గ ప్రజలు మీకేం పట్టాలు రాసి ఇవ్వలేదని విమర్శించారు. వనపర్తి ప్రజలు మార్పు కోరుకున్నారని అలాంటి మార్పును చేసి నిరూపిస్తానని అన్నారు. అక్షింతలను అడ్డుపెట్టుకొని దేవుడి పేరు చెప్పి రాజకీయాలు చేసే బీజేపీకి రామ మందిరం నిర్మించిన అయోధ్యలోనే పరాజయం ఎదురైందని, బీజేపీ అభ్యర్థి పై 45 వేల మెజారిటీతో ఇతర పార్టీకి చెందిన అభ్యర్థి గెలుపొందారని అన్నారు. భారతీయ జనతా పార్టీకి వచ్చిన ఓట్లన్నీ దేవుడు శ్రీరాముడివేనని బీజేపీ పార్టీ వి కాదని అన్నారు. లోకల్ బాడీ ఎన్నికలలో బీజేపీ ఒక్క సీటు కూడా గెలవలేదని అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర ఏదైతే ఉందో దాని కృషి ఫలితమే నేడు ఇండియా కూటమికి వచ్చిన సీట్లని పేర్కొన్నారు. డాక్టర్ మల్లు రవి ఎంపీగా ఎన్నికై క్యాబినెట్ మంత్రి అవుతారని దాంతో వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకునేందుకు సంపూర్ణ అవకాశాలు ఉన్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించిన వనపర్తి నియోజకవర్గ ప్రజలందరికీ డాక్టర్ మల్లు తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శంకర్ ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ పట్టణ కౌన్సిలర్ వెంకటేష్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, ధనలక్ష్మి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా టీడీపీ విజయోత్సవ సంబురాలు



నవతెలంగాణ - వనపర్తి

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆద్వర్యంలో ఎన్ డీ ఏ ఫ్రెంట్ ఘనం విజయం సాదించినందుకు టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు బీ రాములు, మాజీ జెడ్పీటీసీ గొల్ల వెంకటయ్య రాజీవ్ చౌక్ నందు ఘనంగా వెడుకలు నిర్వహించారు. తోలుత చంద్రబాబు నాయుడి చిత్రపటానికి క్షీరాబిషెకం చేసి,బాణసంచా కాల్చి, మిటాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీలో జగన్ అరాచక ప్రభుత్వం పై ప్రజలు ఆగ్రహంతో నిశబ్ద విప్లవం ద్వార చంద్రబాబు నాయుడిని అఖండ విజయంతో గెలిపించారని తెలిపారు. ఏపీలో బాబు గెలుపుతో తెలంగాణలో కూడ పార్టీ పుంజుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆవుల నాగన్న కొత్తగొల్ల శంకర్ హెూటల్ బలరాం డి బాలరాజ్ గంధం కృష్ణ తదితరులు పాల్గొన్నారు వీడిన నాయకులు టిడిపి లో చెరాలని విజ్ఞప్తి చేశారు.

పెబ్బేరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో వై ఎస్ ఆర్ సి పి రాక్షస పాలన అంతం అవుతున్న శుభ సందర్భంగా పెబ్బేరు సుభాష్ సెంటర్లో వద్ద తెలుగుదేశం పార్టీ శ్రేణులు బాణ సంచా కాల్చారు. పెబ్బేరు లోని మిట్ట ఆంజనేయస్వామి దేవాలయంలో నారా చంద్రబాబునాయుడు పేరు తో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎస్.రామన్ గౌడ్ మాట్లాడుతూ అణ చివేత అధికమైతే తిరుగుబాటు తీవ్రతరం అవుతుంది అనేదానికి నిదర్శనం ఇది మాత్రం వాస్తవం యావత్భారతదేశం మెచ్చిన నాయకుడు, రాజకీయదు రంధరుడు, జాతీయ దృక్పథం కలిగినవారు, గొప్ప దార్శనికుడు, రాజకీయ సునామీలను అలవోకగా ఎదుర్కో గల ధీశాలి, నవ్యాంధ్రను ప్రగతి పథంలో నడిపించే రథసారధిటీ నిగర్వి నిరాడంబరుడు, నిష్కళంకుడు, హరిజన గిరిజన రైతు కూలీ, కార్మిక,కర్షక, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహిళాభ్యుదయవాది, యువతకు స్ఫూర్తి ప్రదాత, నవ్యాంధ్ర రాష్ట్ర దశాదిశ నిర్దేశకుడు నారా చంద్రబాబు నాయుడు నాల్గవసారి ముఖ్యమంత్రి పదవి చేపట్టనున్న సందర్భంగా మంగళవారం పెబ్బేరు మిట్ట ఆంజనేయ స్వామి దేవాలయం లో ప్రత్యేకంగా పూజలు చెనట్లు రామన్ గౌడ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సుబ్బయ్య శెట్టి, సితార, గోల్డ్ బలస్వామి బలరాజ్, ఎల్లయ్య వెంకటేష్ జనసేన నాయకులు పాల్గొన్నారు.



ఉపాధి కూలీల సమస్యలపై ఉద్యమం

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. అజయ్



అమరచింత: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై పోరాటం చేయుటకు సిద్ధం కావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. అజయ్ పిలుపునిచ్చారు. మంగళవారం అమరచింత మండల పరిధిలోని పామిరెడ్డి పల్లెలో ఉపాధి కూలీలతో ఎస్. అజయ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో వసతులను కల్పించకుండా ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ఆందోళన చెందారు. ఉపాధి హామీ పని ప్రదేశంలో కూలీలందరకు సమ్మర్ అలవెన్సను తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు పనిచేసే ప్రదేశంలో పనిముట్లకు రోజువారిగా 20 రూపాయలు చెల్లించాలని, కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కూలీలకు కొలతలు లేకుండా కూలీ ఇవ్వాలని, రోజు కూలీ 600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఉపాధి కూలీల సమస్యలపై ఈనెల 6న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆరోజు జరిగే ధర్నాకు ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూలీలు మోహన్, నందిమల్ల రాజు, దేవర్ల మాసమ్మ, హైమావతి, మల్లమ్మ, శకుంతల, వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు పట్ల సంబురాలు

నవతెలంగాణ - పెబ్బేరు

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు పట్ల పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. మంగళవారం సాయంత్రం జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి మిఠాయి పంపిణీ చేశారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి భారీ మెజార్టీతో గెలుపొందడంతో హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు జరుపుకున్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీ నాయకత్వంలో మంచి ఫలితాలు వచ్చాయని అన్నారు. వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి బాటలు వేసి ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే, ఎంపీల ద్వారా అభివృద్ధి కోసం పాటుపడతామని కాంగ్రెస్ నాయకులు అన్నారు. పెబ్బేరు మండలంలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ వచ్చిందని. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవీందర్ నాయుడు కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ సాగర్ సురేందర్ గౌడ్ భాను ప్రకాష్ రెడ్డి యుగంధర్ రెడ్డి ఎల్లారెడ్డి నరసింహనాయుడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
3
బుధవారం | జూన్ 05, 2024 | www.navatelangana.com



మల్లు రవి గెలుపుతో కాంగ్రెస్ సంబరాలు

నవతెలంగాణ-పెంట్లవెల్లి

మల్లు రవి విజయోత్సవంలో భాగంగా పెంట్లవెల్లి మండల వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బాణా సంచా కాల్చి జై కాంగ్రెస్ నినాదాలతో గ్రామాలు హోరెత్తాయి. సుమారుగా 2500 నుండి 3వేల మెజారిటీతో మండలం మరోసారి కాంగ్రెస్ అడ్డాగా తిరుగులేని ఆధిక్యత పొంది నిరూపించుకుంది. ఈ కార్యక్రమంలో మంచాలకట్ట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు డబ్బా రాముడు, మాజీ ఉప సర్పంచ్ రఘు, ఫిషెస్ లైసెన్స్ హోల్డర్ మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు డబ్బ గోవిందు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మధుగం వెంకటేష్, బోయ నిరంజన్, జాగటి నిరంజన్, కొట్టం కురుమయ్య, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పెద్ద కురుమయ్య, కొత్త కృష్ణయ్య, కావాలి బాలు, సులిగిరి కురుమయ్య, గుడెమోని కురుమయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ నాయకుల సంబరాలు



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రాలో కూటమితో కలసి భారీ మెజార్టీతో గెలిచిన సందర్భంగా పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దకొత్తపల్లి బస్టాండ్‌లో బాణా సంచా కాల్చి, మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. పెద్దకొత్తపల్లి మండల టీడీపీ అధ్యక్షులు మైబూస్, సీనియర్ నాయకులు బాబు బసురుద్దీన్, విజయభాస్కర్ రెడ్డి, కోనమోని సత్యనారాయణ, చింత శ్రీధర్ శెట్టి, కట్ట యాదగిరి, వరుసు రామకృష్ణ కదరాబాటి సలేశ్వరం గడ్డంపల్లి వెంకటయ్య, గుట్టలపల్లి వెంకటయ్య, మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చెక్కు అందజేత



నవతెలంగాణ-బిజినేపల్లి

మండల పరిధిలోని పాలెం గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన పిట్టల వెంకటేష్ తండ్రి యాదయ్య ప్రధానమంత్రి జీవనజ్యోతి స్కీం కింద రూ.436 యూనియన్ బ్యాంక్ పాలెంలో కట్టారు. దానికిగాను మరణానంతరం రూ.2లక్షల చెక్కును యూనియన్ బ్యాంక్ పాలెం మేనేజర్ సందీప్, కిరణ్ చేతుల మీదుగా అతని తల్లి పిట్టల మంగమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది శిరీష, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ మల్లురవిని అభినందిస్తున్న ఎంపీపీ



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పార్లమెంటు ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందిన డాక్టర్ మల్లురవిని పెద్దకొత్తపల్లి ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మంగళవారం ఎన్నికల కౌంటింగ్ అనంతరం కలసి అభినందించారు. ఆయనతోపాటు గంట్రావ్‌పల్లి సర్పంచ్ పగడాల చిన్నయ్య, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గులాం రసూల్, నాగబాబు ముష్టిపల్లి మాజీ సర్పంచ్ నాగమ్మ కురుమయ్య, ఎంపీటీసీ కాజా, పలువురు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

గ్రామ ప్రజలకు కాంగ్రెస్ నాయకుల కృతజ్ఞతలు



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని ప్రజలు ప్రజాప్రతినిధులు, యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు గ్రామ ప్రజలు నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ మల్లు రవని 811 ఓట్లు వేసి భారీ మెజార్టీ ఇచ్చినందుకు గ్రామ ప్రజలకు మాజీ సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ, యువ నాయకులు దండు నరసింహ, ఎంపీటీసీ శశికళ శివశంకర్, సీనియర్ నేత మేకల చంద్రయ్య, వార్డు సభ్యులు గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

జొన్నల బోగుడాలో భారీ బైకు ర్యాలీ

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని జొన్నల బొగుడ గ్రామంలో మంగళవారం నాగర్‌కర్నూల్ ఎంపీగా డాక్టర్ మల్లురవి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా మాజీ ఎంపీటీసీలు పి.బద్య నాయక్, ధర్మేందర్ గ్రామ మాజీ సర్పంచ్ డాక్టర్ కురుమూర్తి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నీట్‌లో హాసిని ప్రతిభ



నవతెలంగాణ-వెల్దండ

మండల కేంద్రానికి చెందిన వెల్దండ హాసిని వైద్య విద్య ప్రవేశం కోసం ప్రభుత్వం నిర్వహించిన నీటి పరీక్షలు ఉత్తమ ప్రతిభ కనబరిచి 531 మార్కులు సాధించింది. నిరుపేద కుటుంబంలో జన్మించిన హాసిని 1వ తరగతి నుండి 5వ తరగతి శ్రీ అరబిందో హైస్కూల్ కల్వకుర్తిలో 6వ తరగతి కేంద్రీయ నవోదయ విద్యాలయం వట్టెంలో, ఇంటర్మీడియట్ హైదరాబాదులోని శ్రీ చైతన్య నాగోల్‌లో పూర్తిచేసుకొని అత్యుత్తమ మార్కు సాధించింది. మంగళవారం వెలుబడిన నీటి ఫలితాలలో సైతం ఉత్తమ ప్రతిభ కనబరిచి వైద్య విద్యకు అర్హత సాధించిన హాసినినీ తల్లిదండ్రులతో రామకృష్ణ దంపతులతో పాటు కుటుంబ సభ్యులు గ్రామస్తులు అభినందించారు. జీవితంలో ఉన్నత స్థాయి చేరాలని పలువురు కాంక్షించారు.

మండలస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో పెంట్లవెల్లి ఘన విజయం



నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండల కేంద్రంలోని తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జటప్రోల్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన మండలస్థాయి క్రికెట్ టోర్నమెంట్ పెంట్లవెల్లి, చిన్నంబావి మండలాలు తలపడగా పెంట్లవెల్లి మండల క్రికెట్ టీం టోర్నమెంట్ విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా క్రికెట్ సభ్యులు మాట్లాడుతూ పెంట్లవెల్లి మండలాన్ని ఏ ఒక్క విషయంలో వెనకంజనం ఉండనివ్వమని మండలానికి ఇంకెన్నో కానుకలను మా తరపున అందజేస్తామని వారన్నారు. గెలుపు అనంతరం పెంట్లవెల్లి మండలంలోని పాత బస్టాండ్ నుండి కొత్త బస్టాండ్ వరకు బైక్‌లపై ర్యాలీ చేస్తూ బాణాసంచా కాల్చి తమ యొక్క సంబరాలను నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో మొదటి బహుమతి గెలిచిన టీంకు జటప్రోల్ గ్రామ ఎక్స్ ఎంపీపీ గోవింద్ గౌడ్ రూ.10వేలు అందజేశారు. రెండో బహుమతి గెలిచిన టీంకు ఎంపీటీసీ భీమ్ రెడ్డి నాగిరెడ్డి రూ.వేలు నగదును అందజేశారు.

ప్రశాంతంగా ముగిసిన కౌంటింగ్

- కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ సాఫీగా సాగిన ఓట్ల లెక్కింపు





నవతెలంగాణ-కందనూలు

పార్లమెంట్ ఎన్నికలలో చివరి అంకమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ నాగర్‌కర్నూలు లోక్ సభ నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిసింది. పార్లమెంటు నియోజకవర్గంలోని, కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట, నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల్, అలంపూర్ అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో పోలైన ఓట్లను నెల్లికొండి వ్యవసాయ మార్కెట్ యార్డులో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ మంగళవారం లెక్కింపు జరిపారు. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్ నేతృత్వంలో వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, గద్వాల కలెక్టర్ సంతోష్ కుమార్, అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, సీతారామారావు, సంచిత్ గంగ్వార్, అపూర్వ చౌహాన్, ఇతర ఉన్నతాధికారులు కౌంటింగ్ ప్రక్రియను ఆద్యంతం పర్యవేక్షణ జరిపారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు రుచేష్ జైవెన్షి, సత్పాల్ శర్మలు ఓట్ల లెక్కింపు తీరును నిశితంగా పరిశీలించారు. ముందస్తు ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు చేసిన ఫలితంగా ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా ఓట్ల లెక్కింపు ప్రక్రియ సాఫీగా పూర్తయ్యింది. ఉదయం 5గంటల నుండే కౌంటింగ్ కోసం సన్నాహాలు చేపట్టారు. ఎన్నికల పరిశీలకులు, అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో కలెక్టర్ నేతృత్వంలో కౌంటింగ్ సిబ్బంది మూడవ రాండమైజేషన్ నిర్వహించి, ఆ జాబితా ప్రకారంగా సిబ్బందిని ఆయా టేబుళ్ల వద్ద ఓట్ల లెక్కింపు బాధ్యతలు కేటాయించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించిన మీదట, ఈవీఎంలలో నమోదైన ఓట్లను లెక్కిస్తూ రౌండ్ల వారీగా ఫలితాలను వెల్లడించారు. ముందస్తుగానే టేబుళ్ల వారీగా కౌంటింగ్ సూపర్వైజర్లు, సహాయకులు, సూక్ష్మ పరిశీలకులతో పాటు స్ట్రాంగ్ రూంల నుండి వెంటదివెంట ఈవీఎంలను కౌంటింగ్ హాళ్లకు తరలించేలా అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఎన్నికల సంఘం నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ, వెంటదివెంట ఓట్ల లెక్కింపు జరుపుతూ ఫలితాలు వెల్లడించారు. పోస్టల్ బ్యాలెట్లతో పాటు, పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు పూర్తి కాగా, అన్ని అంశాలను సరిచూసుకున్న మీదట రిటర్నింగ్ అధికారులు ఒక్కో రౌండ్ వారీగా 22 రౌండ్ల ఫలితాలను వెల్లడించారు. మొత్తం 19 మంది అభ్యర్థులు పోటీ చేయగా, ఒక్కో అభ్యర్థి వారీగా పోలైన ఓట్ల వివరాలను ప్రకటించారు. నాగర్‌కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు 17 రౌండ్లలో పూర్తి చేయగా, వనపర్తి 20 రౌండ్లు, అచ్చంపేట 22 రౌండ్లు, గద్వాల్ 12 రౌండ్లు, అల్లంపూర్ 21 రౌండ్లు, కల్వకుర్తి 20 రౌండ్లు, కొల్లాపూర్ 21 రౌండ్లు వారీగా కౌంటింగ్ జరిపిన మీదట రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ తుది ఫలితాలను అధికారికంగా ప్రకటించారు. నాగర్‌కర్నూలు పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందిన మల్లు రవికు పరిశీలకుల సమక్షంలో కలెక్టర్ విజయ ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. కాగా, రిటర్నింగ్ అధికారి, ఇతర ఉన్నతాధికారులు కౌంటింగ్ కేంద్రంలోనే ఉండి, ఓట్ల లెక్కింపు పూర్తయ్యేంత వరకు నిశితంగా పర్యవేక్షణ జరిపారు. కౌంటింగ్ కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాలలో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసి, 144 సెక్షన్ నిషేధాజ్ఞలు అమలు చేశారు. కౌంటింగ్ కేంద్రంలోనికి ఇతరులెవరిని అనుమతించలేదు. కౌంటింగ్ సిబ్బందితో పాటు వివిధ బాధ్యతలు నిర్వర్తించిన సిబ్బందికి ఎంట్రీ పాసులు జారీ చేసినప్పటికీ, వారిని సైతం క్షుణ్ణంగా తనిఖీలు చేసి కౌంటింగ్ విధులకు పంపించారు. సెల్ ఫోన్లు, వీడియోలు, కెమెరాలను నిషేధించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కౌంటింగ్ ప్రక్రియ పకడ్బందీ ఏర్పాట్ల నడుమ అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో పూర్తి పారదర్శకంగా, ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ఓట్ల లెక్కింపును పూర్తి చేసి పార్లమెంటు ఎన్నికల నిర్వహణ ప్రక్రియ విజయవంతంగా ముగించడంలో జిల్లా యంత్రాంగం సఫలీకృతమైంది.



ముందుకు సాగని రోడ్డు పనులు

- ఎమ్మెల్యే ఆదేశించినా అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం
- మూడు ఊర్లకు దారి సులువు
- భూస్వామి అడ్డుకోవడం తగదు
- వెనకటి నుండి దారి ఉన్నదే..
- వర్షాలు వస్తే రాకపోకలకు ఇక్కట్లు





నవతెలంగాణ - బల్మూరు

మండల కేంద్రం బల్మూరు ఆర్ అండ్ బీ రోడ్డు నుండి మండలంలోని చెన్నారం, మహదేవ్‌పూర్ గ్రామాలను కలుపుతూ సాగుతున్న రోడ్డు పనులు ముందుకు సాగడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించినా రోడ్డు రవాణా అధికారులు, కాంట్రాక్టర్లు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల జరిగిన బల్మూరు మండల సర్వసభ్య సమావేశంలో సైతం అధికారులు కాంట్రాక్టర్లతో ఎమ్మెల్యే సభాముఖంగా తీర్మానిస్తూ రోడ్డు పనులు పూర్తి చేయాలని ఆదేశించినప్పటికీ పట్టింపు లేనట్లున్నారని, ఇక మామూలు జనమడిగితే మమ్మల్ని లెక్క చేస్తారా అంటూ విచారం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రం నుండి సుమారు 12 నుండి 15 కిలోమీటర్ల మేర రోడ్డు పనులు చెన్నారం మీదుగా మహదేవ్‌పూర్ వరకు సాగనున్నాయని ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. రోడ్డు ఏర్పాటు చేయడంతో ఈ మూడు గ్రామాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని సౌకర్యవంతంగా ఉంటుందంటున్నారు. మహదేవ్‌పూర్ గ్రామస్తులు బల్మూరు మండల కేంద్రానికి రావాలంటే, అచ్చంపేట తిరిగి రావాల్సి వస్తుందని సుమారు 30కిలో మీటర్లు ప్రయాణం అవుతుందని వాపోయారు. బల్మూరు నుండి రోడ్డు వేస్తే వ్యయ ప్రయాసలు తప్పి ప్రయాణం సులభమౌతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. రోడ్డు పనులను సకాలంలో పూర్తి చేసేందుకు రైతులు, ఆయా గ్రామాల ప్రజలు సమిష్టి కృషితో ప్రయత్నిస్తున్నప్పటికీ రోడ్డు మధ్యలో తన భూమి పోతుందంటూ ఒక భూస్వామి రోడ్డు పనులను అడ్డుకుంటున్నారని అందుకే రోడ్డు పనులు సజావుగా సాగడం లేదని ఆయా గ్రామాల ప్రజలు రైతులు వాపోయారు. ఎంతోకాలంగా రోడ్డు కావాలని అన్నవారే ఇప్పుడు అడ్డుకుంటున్నారని, ఇది ఎంతవరకు సమంజసమంటున్నారు. రోడ్డు పనులను అడ్డుకోరాదంటూ ఎమ్మెల్యే సైతం అధికారులు కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీచేసి ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తెచ్చినట్లయితే పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని వారికి తెలిపారు. అయినప్పటికీ కాంట్రాక్టర్లు ఆర్ అండ్ బీ అధికారులు స్పందించడం లేదనీ తెలుపుతున్నారు. వెనకటి నుండి ఈ దారి వెంట మూడు గ్రామాలను కలుపుతూ రోడ్డు ఉన్నదేనని, అప్పట్లో దాదాపు 50 ఫీట్ల వెడల్పుతో ఎడ్లబండ్ల తోవ్వ కాలినడక ఉండేవని ఇప్పుడు రోడ్డుకు అడ్డుపడుతున్నారని తెలిపారు. మా తాత తండ్రుల నాడే ఈ డొంకదారి గుండా ఎడ్లబండ్లు, పశువులు, కాలినడకన వెళ్లే త్రోవ ఉండేవని, ఇప్పుడు తోవ లేదనడం ఎంతవరకు సమంజసమని కొందరు అప్పట్లో చూసిన పెద్ద మనుషులు అంటున్నారు. వర్షాలు ప్రారంభం కాకముందే రోడ్డు పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించినప్పటికీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయా గ్రామాల రైతులు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే రోడ్డు పనులు సకాలంలో పూర్తయ్యేలా అధికారులు కాంట్రాక్టర్లు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మూడు గ్రామాలకు రాకపోకలు జరిగే రోడ్డును రైతుల పొలాలకు వెళ్లేందుకు రోడ్డును అడ్డుకోవడం సరైన పద్ధతి కాదంటూ పలువురు అభిప్రాయపడుతున్నారు.

'పదిమందికి మేలు జరిగితే మంచిదేగా...? ఎంతో కాలంగా కొన్ని పనులు ఎన్ని ప్రయత్నాలు చేసిన ముందుకు సాగవనే చెప్పవచ్చు. ఒకానొక దశలో ఆ పనికి ఉన్న ప్రాముఖ్యతో.. ప్రయత్న సాకారమో.. కానీ ఆ పనులు ముందుకు సాగుతాయి. అలాంటి క్రమంలో అడ్డంకులు కూడా రావడం సహజం అంటున్నారు కొందరు. అలాంటి సంఘటనే ఇది అంటూ.. ఎవరో ఒకరు ఉంటారుగా.. కాళ్ల సందున కట్టెలు పెట్టే తీరు అన్నట్లుగా అంటూ చర్చించుకుంటున్నారు. బల్మూరు మండల కేంద్రం నుండి చెన్నారం, మహాదేవపూర్ గ్రామాల రోడ్డు పనులకు కొందరు అడ్డు తగులుతుండడంతో ఆయా గ్రామాల ప్రజల మనోభావాలు'

సాగు.. సాగింది..

- అదునుకు వర్షాలు.. ఆనందంలో అన్నదాతలు
- వ్యవసాయ పనుల్లో రైతన్నలు బిజీ.. బిజీ..





నవతెలంగాణ - ఊరుకొండ

రుతుపవనాలు అనుకూలంగా వీచి.. వరుణ దేవుడు సరైన సమయంలో కరుణించి అదునుకు వర్షాలు కురవడంతో ఊరుకొండ మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో అన్నదాతలు ఆనందోత్సవాలతో వ్యవసాయ సాగు.. సాగిస్తున్నారు. రైతన్నలకు రోహిణి కార్తి వచ్చిందంటే పంట పొలాల్లో దుక్కులు దున్ని వరుణ దేవుడి కరుణ కోసం వర్షాలు ఎప్పుడు పడతాయని ఎదురుచూస్తూ ఉండేది. ఈ సంవత్సరం రైతన్నలకు సరైన అదును రోహిణి కార్తిలోనే వర్షాలు పుష్కలంగా కురుస్తుండడంతో అన్నదాతల ఆనందం అంతా ఇంతా కాదు.

దిక్కులు దీన్ని పంట సాగుకు సిద్ధంగా ఉంచుకున్న వ్యవసాయ పొలాల్లో రకర కాల విత్తనాలు నాటిస్తూ వ్యవసాయ పనుల్లో రైతులు బిజీ బిజీ అయిపోయారు. ఊరుకొండ మండలంలో అధిక శాతం రైతులు పత్తి, మొక్కజొన్న, జొన్న, కంది పంటలు సాగు చేస్తుంటారు. గతంలో వర్షాలు అదునుకు ముందుగా కురిసి.. సరైన వ్యవసాయ సాగు సమయంలో మాత్రం వర్షాలు కురవకపోవడంతో ఎంతో దుఃఖంలో ఉండి వరుణ దేవుడి కరుణ కోసం వివిధ రకాల పూజలు నిర్వహించేది. ఈ ఏడాది మాత్రం సరైన సమయంలో రైతన్నకు అనుకూలంగా అన్నట్లుగా వర్షాలు కురుస్తుండడంతో అన్నదాతల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. దీంతో మండలంలోని రైతులు వ్యవసాయ పంటసాగు చేసేందుకు సన్నద్ధమై పెట్టుబడులు సిద్ధం చేసుకుని పంటల సాగు పనుల్లో నిమగ్నమయ్యారు. ఇలాగే ప్రతి సంవత్సరం రైతన్నకు అనుకూలంగా అదును సమయంలో వర్షాలు కురిస్తే రైతే రాజు అన్న నానుడి నిజం అవుతుందని మండల రైతులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

మల్లు రవి గెలుపు ఊహించిందే..

- సీపీఐ(ఎం), ప్రజాసంఘాల ప్రచారం ఫలించింది
- బీజేపీకి నైతిక ఓటమి
- జిల్లా ప్రజల తీర్పుకు అభినందనలు



నవతెలంగాణ - బల్మూరు

నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, గెలుపు ఊహించిందే అంటూ కాంగ్రెస్, సీపీఐ(ఎం) నాయకులతో పాటు ప్రజా సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బీజేపీ లాంటి మతతత్వ పార్టీలతో ప్రజా చైతన్యం సన్నగిల్లుతుందని, తద్వారా మూఢనమ్మకాలు బలపడతాయని.. దేశంలో మనువా దాన్ని రాజ్యాంగంగా అమలు పరుస్తారని.. రాజ్యాంగాన్ని మా ర్చేందుకు సిద్ధపడుతున్నారని.. పదేండ్ల కాలంలో బీజేపీ ప్రభు త్వం చేసిన అభివృద్ధి చెప్పుకునేందుకు ఏమీ లేదని.. గ్రామీణ పట్టణ ప్రాంతాలని ప్రజలను వేరు చేస్తున్నారని.. బిజెపి నైజాన్ని ఎన్నో రకాలుగా అటు కాంగ్రెస్ మరోవైపు సీపీఐ(ఎం), ప్రజా సంఘాల వారు నిర్వహించిన ప్రచారాలు ఫలించాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో మల్లు రవి గెలు పు ఖాయమని గతం నుండి కూడా ప్రజలు చర్చించుకోవడం జరిగిందని, నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్ వంటి నియోజకవర్గాలు ప్రజలు చైతన్యవంతమైన మూఢ నమ్మకాలను నమ్మని యువత ఎక్కువగా ఉన్నారన్నారు. చైతన్యవంతమైన యువత ప్రజలు ఉన్నందునే ప్రజాస్వామ్య పాలన కోరుకున్నారని పలువురు చర్చించుకోవడం వినిపించింది. ప్రజల్లో ఓటు హక్కు పట్ల చైతన్యం కలిగిన, సామాజికంగా కూడా చైతన్యం కలిగిన మన నల్లమల అచ్చంపేట నియోజకవర్గంలో బీజేపీకి నైతికంగా ఓటమి ఎదురైనట్లేనని.. జిల్లాలో కూడా ఓటమిపాలు కావడం యువత చైతన్యమేనంటూ పలువురు చర్చించుకున్నారు. సీపీఐ(ఎం) లాంటి ప్రజా పోరాట పార్టీలు ఈ ప్రాంతంలో రాజకీయంగా ఎదగాలని ప్రజా చైతన్యం కలిగించాలని బీజేపీ లాంటి పార్టీల ఓటమికి దోహదపడాలని కోరుతున్నారు. జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజారిటీ కల్పించి ఎంపీగా మల్లురవిని గెలిపించినందుకు పలువురు కాంగ్రెస్ నాయకులు ప్రజానీకానికి అభినందనలు తెలుపుతున్నారు.

రోడ్లపై నిలిచిన వర్షపు నీరు..

- ఇబ్బందుల్లో వ్యాపారులు, పాదచారులు



నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే మార్గాన చిన్న పిల్లల ఆసుపత్రి ఎదురుగా కొద్దిపాటి వర్షానికి రోడ్డుపై నీరు నిలిచి కుంటను తలపిస్తున్నది. తమ దుకాణాల ముందు నీరు నిలుస్తుండడంతో ఇబ్బందిగా మారిందని వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ షాపుల ముందు తామే నీటిని తొలగించుకొనుచున్నారు. రోడ్డు వేసే సమయంలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపంతో రోడ్డుపై నీరు నిలిచి ఇబ్బందులకు గురవుతున్నామని పాదాచారులు, దుకాణాల యజమానులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత మునిసిపల్ అధికారులు స్పందించి వర్షపు నీటిని తొలగించి ఇబ్బందులను తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని దుకాణాల యజమానులు,పాదచారులు కోరుతున్నారు.

ఆర్థిక అక్షరాసతపై అవగాహన

నవ తెలంగాణ - ఊట్కూర్



ఊట్కూర్ మండల కేంద్రంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ఎస్ బీ ఐ వారి సౌజన్యంతో విడ్స్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆర్థిక అక్షరాసతపై సీఎఫ్ ఎల్ కౌన్సిలర్ ఎస్‌కే చాంద్ సుల్తానా మాట్లాడుతూ ఏ పీ వై , జె జె బీ వై, జె జె ఎస్ బీ వై సుకన్య సమృద్ధి పథ కాలు సైబర్ నేరలు తదితర అంశా లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డాక్టర్ భవానీ, సూపర్‌వైజర్ మణిమాల, ఆశావర్కర్ తదితరులు పాల్గొన్నారు.

మిన్నంటిన 'కాంగ్రెస్' సంబురాలు

నవతెలంగాణ - ధరూర్

నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ మల్లు రవి విజయం సాధించడంతో ధరూర్ మండలంలో కాంగ్రెస్ నాయకులు సంబురాలు చేసుకున్నారు. మంగళవారం సాయంత్రం మండల కేంద్రంలోని వైయస్సార్ చౌరస్తా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి నేతృత్వంలో మండల పార్టీ నాయకులు రాజారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, దేవన్న, ఉప సర్పంచ్ సవరన్న ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాలసంచా కాల్చి సంబురాలు చేపట్టారు. జై రేవంత్ రెడ్డి.. జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామిరెడ్డి, షాకీర్, వెంకటేష్, చాకలి మల్లి, బోయమల్లి, బడుగు నరసన్న, నాగన్న ఉచ్చుబుడ్డి సాయన్నటీరప్ప తదితరులు పాల్గొన్నారు.

మల్లురవికి శుభాకాంక్షలు ..

నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి మెజార్టీతో గెలుపొందడంతో కాంగ్రెస్ నాయకులు జోగులాంబ గద్వాల్ జిల్లా ఓటర్ మహాశయులందరికీ పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లురవిని కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గద్వాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్వాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి , కౌన్సిలర్ గంజీపేట శంకర్ , ఉమ్మడి జిల్లా మాజీ జెడ్పీ చైర్ పర్సన్ బండారి భాస్కర్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీరమ్య ఇండస్ట్రీస్ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్లురవిని కలిసిన నాయకులు ..

దేశ వ్యాప్తంగా వెలుబడిన పార్లమెంట్ ఫలితాలలో భారీ మెజార్టీతో గెలిచిన నాగర్ కర్నూల్ ఎంపీ స్థానం మల్లు రవి గెలుపొందారు. ఈ సందర్భంగా మల్లు రవిని గట్టు తిమ్మప్ప, ధరూర్ మండల కేంద్రంకు చెందిన కాంగ్రెస్ సీనియర్ లీడర్ డీఆర్ శ్రీధర్ కలిశారు.

మల్లురవిని సన్మానించిన నాయకులు..

నవతెలంగాణ - గట్టు

ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి భారీ మెజారిటీ తో గెలుపొందడంతో గట్టు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణ మూర్తి బ్రదర్స్ మల్లురవిని కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్లమెంట్ నగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి అత్యధిక మెజార్టీతో గెలిపించిన జోగు లాంబ గద్వాల్ జిల్లా ఓటర్లకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి విజయం..

నవతెలంగాణ - అయిజ

అయిజ పట్టణంలో సంబరాలు నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లు రవి భారీ మెజార్టీతో గెలిచిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బాణాసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. అలాగే అయిజ కాంగ్రెస్ పార్టీని, సంపత్ కుమార్ నాయకత్వాన్ని విశ్వసించి నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి ని భారీ మెజారిటీతో గెలిపించినందుకుగాను అలంపూర్ నియోజకవర్గ యావత్ ప్రజలకు ఏఐసీసీ కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ పేరుపేరునా ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అల్లంపూర్ కాంగ్రెస్ నేతలు మల్లు రవి ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.


ధరూర్‌లో..


అయిజలో..


అయిజలో..


గట్టులో..


ధరూర్‌లో..


ధరూర్‌లో..



నైతిక విలువలను కాపాడాలి

- మున్సిపల్ చైర్మన్ కోడిగంటి అన్నపూర్ణ

నవతెలంగాణ - కోస్గి

ప్రస్తుత సమాజంలో నైతిక విలువలను కాపాడాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కోస్గి మున్సిపల్ చైర్పర్సన్ కోడిగంటి అన్నపూర్ణ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఏ బీ కే మినీ ఫంక్షన్ హాల్‌లో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల 2004-05 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం చేపట్టారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో నైతిక విలువలు, సమాజ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. తమ పిల్లల చదువుపై ఒత్తిడీ చేయవద్దని, వారి అభిప్రా యం మేరకే ముందుకు సాగితే విజయం తథ్యమని అన్నారు. అనంతరం పూర్వఉపాధ్యాయిని విజయ లక్ష్మి మాట్లాడుతూ వివిధ స్థాయిల్లో అందరూ పనిచేస్తున్నప్పటికీ 20 సంవత్సరాల తర్వాత ఒకే చోట కలుసుకోవడం శుభపరిణామం అన్నారు. అలాగే స్నేహితులు ఎవరైనా ఆపదలో ఉంటే సహాయం చేయడం అలవర్చు కోవాలని సూచించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు రేణుక, విద్యార్థులు పాల్గొన్నారు.

అగ్నివీర్ శిక్షణ పూర్తి చేసుకున్న.. పూర్వవిద్యార్థి నవీన్‌కుమార్



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని చిన్నపొర్ల గ్రామ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి భీమప్ప మన్నెమ్మ దంపతుల కుమారుడు నవీన్‌కుమార్ అగ్నివీర్ ఏడు నెలల సైనిక శిక్షణ హైద్రాబాద్ గోల్కొండ వద్ద పూర్తి చేసుకున్నారు.మండలం నుంచి భారతీయ ఆర్మీకి అగ్నివీర్ ద్వారా ఎంపికైన మొదటి యువకుడు కావటం విశేషం. ఈ ముగింపు సమావేశంలో విద్యార్థికి ఉద్యోగ నియామకపత్రం అందించారు. ఈ కార్యక్రమానికి తన గురువు నరసింహ, తన శ్రేయోభిలాషి బాలకృష్ణ, కుటుంబసభ్యులను ఆహ్వానించారు. జులై 1వ తేదీ నుంచి ఉద్యోగంలో భాగంగా మహారాష్ట్రకు కేటాయించారు. దేశసేవకై ఆర్మీకి ఎంపిక కావటం పట్ల గ్రామ పెద్దలు, ఉపాధ్యాయ బృందం, యువకులు, పూర్వ విద్యార్థులు నవీన్‌ను అభినందించారు.

శిథిలావస్థలో విద్యుత్ స్తంభం

- భయాందోళనలో స్థానికులు

- మరమ్మతులు చేయాలని స్థానికుల వేడుకోలు



నవ తెలంగాణ - అలంపూర్

అలంపూర్ మండల పరిధిలోని లింగనవాయి గ్రామంలోని తెలుగు వీధిలో శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాన్ని మరమ్మతులు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు. స్తంభం మొదలు భాగంలో శిథిలమై విరిగిపోయే ప్రమాదం నెలకొన్నదని, వర్షాకాలం కావడంతో కాలనీవాసులు ప్రయాందోళనకు గురవుతున్నారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు స్పందించి కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

టీడీపీ నాయకుల సంబురాలు

నవ తెలంగాణ - నారాయణపేట

ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా టీడీపీ పార్లమెంటు ఉపాధ్యక్షులు రాములు యాదవ్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబురాలు జరుపుకున్నారు. ఈ నెల 9వ తేదీన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయుచున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఏపీ ప్రజలు తెలుగుదేశానికి బ్రహ్మరథం పట్టి చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిని చేయాలని ఉద్దేశంతో భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా టీడీపీ పార్లమెంటు ఉపాధ్యక్షులు రాములు యాదవ్, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు భీమయ్య గౌడ్, దామరగిద్ద మాజీ ఉపసర్పంచ్ శెట్టి శ్రీనివాస్, దామరగిద్ద టీడీపీ మండల ఉపాధ్యక్షుడు వీరన్న గౌడ్, మహేష్, చెన్నప్ప, రామ్‌చందర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించండి

- అధ్యాపకుల ఇంటింటి ప్రచారం



నవ తెలంగాణ - అలంపూరు

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు జరుగుతున్నాయని, ప్రభుత్వ కళాశాలలో తమ పిల్లల చేర్పించాలని కళాశాల అధ్యాపకులు అలంపూర్, బైరాంపల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ పదో తరగతిలో ఉతీర్ణులైన విద్యార్థినీ, విద్యార్థులు అలంపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎలాంటి ఫీజులు లేకుండా, ఉచితంగా పాఠ్య పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందని, విద్యార్థులకు స్కాలర్షిప్ వచ్చే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే కళాశాలలో అనుభవమున్న అధ్యాపకులు, పూర్తి స్థాయిలో ల్యాబ్ లు ఉన్నాయని వివరించారు. 2023-2024 పరీక్షలు తమ కళాశాల విద్యార్థులు రాష్ట్ర, జిల్లా స్థాయిలో మెరుగైన మార్కులు సాధించారని, అంతేకాక గత సంవత్సరం ఇంజినీరింగ్ కళాశాలలో ఉచిత సీట్లు, రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో సీట్లు సాధించారని తెలిపారు. కళాశాలలో మౌలిక వసతులు గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, వారి పిల్లలను అలంపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్. రా ముడు, రామ చంద్రయ్య, డీ. రాజు, రఘువీర్ కుమార్, సృజన, సుధా రాణి, వెంకటరాణి, ఎం. రాముడు, వేణు గోపాల్ తదితరులు ఉన్నారు.



మహబూబ్‌నగర్‌లో బీజేపీ అభ్యర్థి విజయం

నవ తెలంగాణ - మరికల్

మహబూబ్‌నగర్ పార్లమెంటు ఎన్నికల్లో ప్రధాన పార్టీలు జోరుగా ప్రచారం కొనసాగించిన కాంగ్రెస్, బీజేపీ, రెండు పార్టీల మధ్యన పోటీ కొనసాగింది. నారా యణపేట నియోజకవర్గ, ముక్తల్ నియో జకవర్గం ప్రజలు, బీజేపీ డీకే అరుణ మెజార్టీ ఇచ్చారు. కాంగ్రెస్ మహబూబ్‌నగర్ పార్లమెంటు అభ్యర్థి గా డాక్టర్ చెల్లా వంశీ చందర్ రెడ్డి, కొడంగల్ ,షాద్‌నగర్ ,మహబూబ్‌నగర్‌లలో కంటిన్యూగా లీడ్ కనబరసూ్త వచ్చారు. బీజేపీ అభ్యర్థి డీకే అరుణ ప్రతి రౌండ్లో మెజార్టీ , బ్యాలెట్టు ఓట్లు బీజేపీకి మెజార్టీ చూపడం, కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు అమలు పరుస్తామని హామీ ఇవ్వడంతో కొంతవరకు అగ్రవర్ణాల ఓట్లు బీజేపీకే దక్కాయని, విద్యావం తులు, బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి వేయడంతో అరు ణకు విజయం వరించిందని చర్చించుకుం టున్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ,500కే వంట గ్యాస్ సిలిం డర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం, ఇవన్నీ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో అమలు పరచడం వల్ల కొంతవరకు మహిళా ఓట ర్లందరూ కాంగ్రెస్ పార్టీ వైపు ఓట్లు వేసినట్లు సమా చారం. అయితే మహబూబ్‌నగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి డీకే అరుణ ప్రతి రౌండ్లో మెజార్టీ కనపరుసూ్త చివరికి విజయం సాధించారు. వంశిచందర్ రెడ్డి గట్టి పోటీని ఇచ్చారు. మక్తల్ :డీకే అరుణ విజయం సాధించడంతో బీజేపీ నాయకులు సంబురాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రేణుక నరసింహ నరేందర్ బీజేవైఎం జిల్లా నాయకులు మహేష్ సాగర్ రామ్ మాధవ్ రాజాగౌడ్ సత్యరెడ్డి పాపిరెడ్డి బ్యాటరీ రాజు అంజి రమేష్ బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

నీట్‌లో ర్యాంక్ సాధించిన దళిత విద్యార్థి నారా వెంకట్‌స్వామి

నవ తెలంగాణ - నర్వ



నారాయణపేట జిల్లా నర్వ మండలం రాయికోడ్ గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు నారా వెంకటేష్ కుమారుడు నారా వెంకట్ స్వామి నీట్ లో స్కోర్ 636 ర్యాంకు 985వ ర్యాంకు సాధించారని వెంకట్ స్వామి తండ్రి ఎంకటేష్ తెలిపారు.ఆల్ ఇండియా ర్యాంక్ 42186 వ ర్యాంకు రావడం జరిగిందని పేర్కొన్నారు. తన కుమారుడు ఒకటవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు అలంపూర్ మాంటిస్సోరీ పాఠశాలలో చదివాడని,జై నూర్ లోని కేరళ గ్రామర్ స్కూల్లో చదివాడని.. 8 నుండి 10వ తరగతి చైతన్య స్కూల్ వి వి నగర్ కూకట్ పల్లి లో చదువుకున్నాడని తెలిపారు. పది లో 10/10 సాధించారని, ఇంటర్ శ్రీ చైతన్య కాలేజ్ బోరంపెట్ హైదరాబాదులో చదివి 1000 మార్కుల గాను 974 మార్కులు సాధించారని తెలిపారు. తన కుమా రునికి నీట్ లో ర్యాంకు రావడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు.నారా వెంకట స్వామి కష్టపడి చదివి టాపర్ గా నిలిచాడు. తల్లిదండ్రులు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అధిక మార్కులు సాధించి నీట్ సాధించి న నారా వెంకట స్వామి ని దళిత జర్నలిస్ట్ ఫోరం నర్వ మండల అధ్యక్షులు మల్లస్ కోటి శంకర్ అభినందించారు. భవిషత్ లో ఉన్నత చదువులు చదివి మంచి స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు.

అటెండర్, స్వీపర్‌లను నియమించాలి

- సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ గోవిందరాజ్

మక్తల్ : మండల కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో అటెండర్, స్వీపర్‌లను నియమించాలని సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ గోవిందరాజ్ ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆర్ అండ్ బీ లో పరిశుభ్రత చేస్తున్న సందర్భంలో నెలలు తరబడి క్లీన్ చేయకపోవడంతో ఏఈలు హడావుడీగా ఆర్ అండ్ బీ కార్మికులతో వెట్టిచాకిరి చేయిస్తున్నారని అన్నారు. వాస్తవంగా ఆర్ అండ్ బీ కి స్వీపర్, అటెండర్ లేని సందర్భంలో, గ్యాంగ్ మెన్ తో పని చేయించుకుంటున్నారని, మక్తల్ టు అనుగొండ రోడ్డు ఆర్ అండ్ బీ పనులు చేస్తున్న కార్మికులతో అదనపు పనితో ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో పని చేయించుకుంటున్నట్లు పేర్కొన్నారు. తక్షణమే అటెండర్, స్వీపర్ లను నియమించాలని, లేనిపక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

